# అభివృద్ధిని గమనించాలి



ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

- మంత్రి శ్రీనివాస్‌గౌడ్

మహబూబ్‌నగర్‌అర్బన్, నవంబర్ 7 : హైదరాబాద్ స్థాయిలో మహబూబ్‌నగర్‌ను అభివృద్ధి చేస్తున్నామని, పది ఏళ్లలో నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని గమనించాలని మంత్రి శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ఇండస్ట్రీయల్ ఎస్టేట్, వాటర్ ట్యాంక్ సమీపంలో ఏర్పాటు చేసి సీనియర్ సిటిజన్స్ ఫోరం ఆధ్వర్యంలో జరిగిన ఆత్మీయ సమ్మేళనానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. నియోజకవర్గం అభివృద్ధికి సీనియర్ సిటిజన్స్ సలహాలు, సూచనలు అందించాలని కోరారు. భారీ మెజార్టీతో తనను గెలిపించి మహబూబ్‌నగర్ అభివృద్ధికి సహకరించాలన్నారు. మహబూబ్‌నగర్ రూపురేఖలు మార్చిన బీఆర్‌ఎస్ పార్టీకి తాము అండగా ఉండి గెలుపునకు తమ సహకారం ఉంటుందని సీనియర్ సిటిజన్స్ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జగపతిరావు, సాయిలు, శ్రీనివాస్ గౌడ్, రాజసింహుడు, బాలరాజు, లక్ష్మణ్, బుచ్చిరెడ్డి పాల్గొన్నారు.

### ఏకగ్రీవంగా మద్దతు

మహబూబ్‌నగర్ ఎమ్మెల్యేగా మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌కు తాము ఏకగ్రీవంగా మద్దతు తెలుపుతున్నట్లు మేమాన్ కమ్యూనిటీ అధ్యక్షుడు ఎంఏ రవూఫ్, నాయకులు సిరాజ్ మర్చాని, రషీద్, మునాఫ్ స్పష్టం చేశారు. గతంలో ఎవరూ ఊహించని విధంగా మహబూబ్‌నగర్‌ను అద్భుతంగా తీర్చిదిద్దిన మంత్రికి మద్దతు ఇవ్వడం తమకు గర్వంగా ఉందని తెలిపారు. ఈ మేరకు హబీబ్‌నగర్‌లో ఏర్పాటు చేసి ఆత్మీయ సమ్మేళనకు మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌ను ముఖ్య అతిథిగా ఆహ్వానించి సన్మానించారు. రాబోయే ఎన్నికల్లో శ్రీనివాస్‌గౌడ్ విజయానికి తామంతా కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రహెమాన్, నాయకులు హరున్, రియాసత్ పాల్గొన్నారు.

### ఒక్క నామినేషన్ దాఖలు

మహబూబ్‌నగర్, నవంబర్ 7 : మహబూబ్‌నగర్ నియోజకవర్గ అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి మంగళవారం ఒక్క నామినేషన్ దాఖలు చేశారు. స్వతంత్ర అభ్యర్థిగా మున్నూరు రవి నామినేషన్ పత్రాన్ని రిటర్నింగ్ అధికారి అనీల్‌కుమార్‌కు అందించారు. ఇప్పటివరకు మహబూబ్‌నగర్ నియోజకవర్గం అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి ముగ్గురు స్వతంత్ర అభ్యర్థులు తమ నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు.

తేది: 07-11-2023

**బహిరంగ ప్రకటన**

LIC హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, జడ్చర్ల శాఖ, శ్రీమతి భూపని రూప తండ్రి శ్రీ బి. గోపాలం యొక్క ఫైల్ నం. 7001290000619ను లీగల్ ఒపీనియన్ కొరకు నాకు అప్పగించినదని ఇందుమూలంగా సాధారణ ప్రజలకు తెలియజేస్తున్నాను. దాఖలు చేసిన డాక్యుమెంట్లలో లింక్ డాక్యుమెంట్ల సర్టిఫైడ్ కాపీ అనగా SRO మక్తల్ పరిధిలో నారాయణపేట్ జిల్లా, బసవేశ్వర కాలనీగా స్థానికంగా పిలువబడే, మక్తల్ మండలం & మునిసిపాలిటీ, మక్తల్ గ్రామ శివారు, సర్వే నం. 40లోగల 200 చ.గజాలు లేదా 167.22 చ.మీటర్ల విస్తీర్ణం, మొత్తం ప్లాట్ నం. 71/F, ఉత్తరం: ప్లాట్ నం. 71/G, దక్షిణం: ప్లాట్ నం. 71/G, తూర్పు: 15' వెడల్పు రోడ్ & పడమర: 15' వెడల్పు రోడ్ హద్దులుగాగల ఆస్తికి సంబంధించి శ్రీ బి. వెంకటమ్మ పేరున శ్రీమతి యశోదమ్మ ప్రాతినిధ్యం వహిస్తున్న GPA ఎగ్జిక్యూట్‌చేసిన నం. 313/1997, తేది: 06-05-1997 కలిగిన సేల్ డీడ్ ఉన్నది. విచారణ సమయంలో ఒరిజినల్ పోయినదని తెలియజేశారు.

డాక్యుమెంట్ల అక్రమ స్వాధీనంలోగల వ్యక్తి/ వ్యక్తులతో వ్యవహరించరాదని ఇందుమూలంగా సాధారణ ప్రజలను హెచ్చరించడమైనది. పోయిన డాక్యుమెంట్ ఆధారంగా పైన తెలిపిన ఆస్తికి సంబంధించి ఎవరైనా వ్యక్తి/వ్యక్తులు ఏవైనా వ్యవహారాలు కుదుర్చుకుంటే వారి స్వంత నష్టపూచీపై చేసినట్లవుతుంది మరియు అటువంటి వ్యవహారాలు పరిగణించబడవు.

పై డాక్యుమెంట్ ఎవరికైనా దొరికితే ఈ నోటీసు ప్రచురణ నుండి 15 రోజులలోగా దిగువ చిరునామాలో వాటిని అందజేయాలి.

సదరు ఆస్తిపై ఎవరికైనా ఏదేని క్లెయిమ్/ ప్రయోజనం/వివాదం ఉన్నట్లయితే నోటీసు ప్రచురణ నుండి 15 రోజులలోగా దిగువ సంతకందారుకు తెలియజేయాలి. లేనిచో సదరు ఆస్తిపై తదుపరి క్లెయిమ్ అనుమతించబడదు.

సం/– **T.N. హరిప్రియ**, అడ్వకేట్
కౌన్సెల్ ఫర్ LICHFL HYA 0006
ఇం.నెం. 2-17-76/2/46, రాఘవేంద్రనగర్ కాలనీ, సర్వే ఆఫ్ ఇండియా ఎదుట, ఉప్పల్ రోడ్, హైదరాబాద్-500 039,
**ఫోన్: 9848219788.**

### అదనపు బీయూల ఏర్పాటుకు సిద్ధంగా ఉండాలి

మహబూబ్‌నగర్, నవంబర్ 7 : నియోజకవర్గంలో 15 కంటే అదనంగా నామినేషన్లు వచ్చినచో అదనపు బీయూలు ఏర్పాటు చేసేందుకు సంసిద్ధంగా ఉండాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్‌రాజ్ అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుంచి వీసీ ద్వారా కలెక్టర్ రవినాయక్, ఎస్పీ శ్రీ హర్షవర్ధన్‌లతో మాట్లాడారు. ఈనెల 18న రెండో విడుత ఈవీఎంల ర్యాండమైజేషన్‌కు చర్యలు తీసుకోవాలన్నారు. ఈనెల 8వ తేదీలోగా ఫాం-12డీ ఇవ్వాలని సూచించారు. సీ-విజిల్‌లో వస్తున్న ప్రతి ఫిర్యాదును పరిష్కారించాలని సూచించారు. కార్యక్రమంలో సంబంధిత అధికారులు ఉన్నారు.

#### లెక్కింపు కేంద్రాల పరిశీలన

ఓట్ల లెక్కింపు కేంద్రాల్లో అవసరమైన సదుపాయాలను అందుబాటులో ఉంచేందుకుగానూ ఎస్పీ శ్రీహర్షవర్ధన్‌తో కలిసి జేపీఎన్‌సీఈ కళాశాల ధర్మపూర్‌ను ప్రత్యేకంగా పరిశీలించారు. అవసరమైన సదుపాయాలు పక్కాగా ఉండాలని, ఎలాంటి లోటుపాట్లు ఉండకూడదని తెలిపారు. పార్కింగ్‌తోపాటు ప్రతి విషయంలో పక్కాగా ముందుకు సాగాలని సూచించారు. కార్యక్రమం లో రిటర్నింగ్ అధికారులు మోహన్‌రావు, అనీల్‌కుమార్, నటరాజ్, అధికారులు కిషన్ రావు ఉన్నారు.

# పోస్టల్ బ్యాలెట్లకు ఏర్పాట్లు చేయాలి

మహబూబ్‌నగర్, నవంబర్ 7 : పోస్టల్ బ్యాలెట్‌కు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేయాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి రవినాయక్ అన్నారు. మంగళవారం కలెక్టర్ తన క్యాంపు కార్యాలయంలో పోస్టల్ బ్యాలెట్‌పై పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారితోపాటు సంబంధిత ఎన్నికల అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఆయా శాఖల్లో ఎన్నికల విధులకు నియమించబడిన ఉద్యోగుల పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునేందుకు అవకాశం కల్పించాలని, ఇందుకుగానూ వారికి ఫారం-12డీని సరఫరా చేసి వివరాలని సేకరించి సమర్పించాల్సి ఉంటుందన్నారు. ఇందుకుగానూ ఆయా శాఖల్లో పోస్టల్ బ్యాలెట్ కోసం ఇక నోడల్ అధికారిని నియమించాలని తెలిపారు. ఈనెల 10వ తేదీలోగా ఫారం 12-డీ సమర్పించాల్సి ఉంటుందన్నారు. అదే విధంగా అత్యవసర శాఖలలో పనిచేస్తున్న వారికి ఫారం 12-డీ జారీకై సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు. ఇతర ప్రాంతాల్లో ఓటు హక్కు ఉండి ఇక్కడి పనిచేస్తున్న ఉద్యోగులకు సంబంధించి పోస్టల్ బ్యాలెట్ జారీ, తిరిగి సేకరించే విషయమై ప్రత్యేకంగా మెసెంజర్లను నియమించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి కేవీవీ రవికుమార్, పోస్టల బ్యాలెట్ నోడల్ అధికారి, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి రవీంద్రనాథ్, డీఈవో, ట్రైనింగ్ అధికారి రవీందర్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జ్యోతి, జిల్లా ఇన్ఫర్మేటిక్ అధికారి సత్యనారాయణమూర్తి, జిల్లా పౌర సరఫరాల మేనేజర్ ప్రవీణ్, ఏవో శంకర్, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ అఖిలప్రసన్న ఉన్నారు.



అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ రవినాయక్

#### వేగంగా పనిచేయాలి

ఎఫ్ఎస్‌ఈ, ఎస్ఎస్‌టీ, వీఎస్‌టీ బృందాలతోపాటు సీ-విజిల్ బృందాలు మరింత వేగవంతంగా పనిచేయాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి రవినాయక్ అన్నారు. మంగళవారం జిల్లా అధికారుల సమీకృత కార్యాలయంలో ఎఫ్ఎస్‌టీ, ఎస్ఎస్‌టీ, వీఎస్‌టీ బృందాలతో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ రవినాయక్ మాట్లాడారు. నామినేషన్లు పూర్తి అయిన తరువాత ఫిర్యాదులు పెరిగే అవకాశం ఉందని, మరింత చురుగ్గా బృందాలు పనిచేయాలన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘన, అక్రమంగా తరలించే డబ్బు, మద్యం వంటి వాటిని అరికట్టేందుకు ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఎఫ్ఎస్‌టీ, ఎస్ఎస్‌టీ, వీఎస్‌టీ బృందాలను ఏర్పాటు చేశామన్నారు. ఫిర్యాదులను స్వీకరించేందుకు సీ-విజిల్ యాప్‌తోపాటు 1950 కాల్ సెంటర్‌ను ఏర్పాటు చేశామని, వెంటనే సాంకేతికపరంగా పరిష్కారించాలన్నారు. సీ-విజిల్ కంప్లైంట్స్ పై కులంకషంగతా సమిక్షించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. సీజర్ టీం మరింత క్విక్‌గా రెస్పాండ్ కావాలని సూచించారు. కార్యక్రమంలో ఇంటిగ్రేటెడ్ సెల్ నోడల్ అధికారి డీఎఫ్‌వో సత్యనారాయణ, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి చత్రునాయక్ పాల్గొన్నారు.

# ప్రచారంలో దూసుకెళ్తున్న బీఆర్ఎస్



మహ్మదాబాద్‌లో ప్రచారం చేస్తున్న నాయకులు

మహ్మదాబాద్, నవంబర్ 7 : తిరుగులేని శక్తిగా ఎన్నికల ప్రచారంలో బీఆర్‌ఎస్ దూసుకెళ్తుంది. పరిగి నియోజకవర్గంలో ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని నాయకులు, కార్యకర్తలు గ్రామాల్లో ప్రచారం ముమ్మరం చేశారు. మంగళవారం జెడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో మహ్మదాబాద్, అన్నారెడ్డిపల్లి, చిన్నాయిపల్లి, శేక్‌పల్లి, జూలపల్లి తదితర గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డిని మరోసారి అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని ప్రచారం చేస్తున్నారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే ఆగమవుతామని అభివృద్ధిని చూసి కారు గుర్తుకు ఓటేయాలన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ ఉమ్మడి మండలాల అధ్యక్షుడు భిక్షపతి, పెంట్యానాయక్, సర్పంచ్ మధులత, నాయకులు రాజేశ్వర్, గోవర్ధన్‌రెడ్డి, ఆంజనేయులు గౌడ్, సాబేర్, అశోక్‌రెడ్డి, రాజుగౌడ్, బాలరాజు, నర్సింహులు, తిర్మలేశ్, శివ, వెంకట్, నరేశ్, శ్రీనివాస్, సాయి కుమార్ పాల్గొన్నారు.

#### వార్డులో జోరుగా ఎన్నికల ప్రచారం

మహబూబ్‌నగర్‌టౌన్, నవంబర్ 7 : పట్టణ పరిధిలోని ఎదిర 4వ వార్డులో మంగళవారం వార్డు బీఆర్‌ఎస్ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటి తిరిగి బీఆర్‌ఎస్ హాయంలో చేపట్టిన సంక్షేమ పథకాలు, మహబూబ్‌నగర్‌లో మంత్రి శ్రీనివాస్‌గౌడ్ చేసిన అభివృద్ధి ప్రజలకు వివరిస్తున్నారు. పట్టణాభివృద్ధికి సంబంధించి బుక్‌లెట్ అందజేశారు. మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌కు ఓటు వేసి మరోసారి గెలిపించుకుందామన్నారు. కార్యక్రమంలో నాయకులు హన్మంతు, నర్సింహులు, ఎల్లయ్య, హకీం, వెంకటయ్యగౌడ్, నవకాంత్‌రెడ్డి, వీరస్వామి, అమర్, శేఖర్, శ్రీను, కృష్ణ, బచ్చన్న, గోపాల్, బీరప్ప, కౌన్సిలర్లు అనంతరెడ్డి, కట్టా రవికిషన్‌రెడ్డి, వనజా, పటేల్‌ప్రవీణ్, రోజా, నరేందర్ పాల్గొన్నారు.



మహబూబ్‌నగర్‌టౌన్ : ఎదిరలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

#### మా మద్దతు బీఆర్‌ఎస్‌కే

మహబూబ్‌నగర్ అర్బన్, నవంబర్ 7 : మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌కు తమ మద్దతు ఉంటుందని పద్మశాలి సంఘం తెలంగాణ ప్రాంతీయ అధ్యక్షుడు మచ్చ ప్రభాకర్, జిల్లా అధ్యక్షుడు అనంతరాములు తెలిపారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని అయ్యప్ప గుట్ట పద్మశాలీ సంఘం కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మట్లాడుతూ ఒక బీసీ నాయకుడిగా ఉన్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్ పద్మశాలిలకు అన్ని విధాలుగా సహకరించారన్నారు. మహబూబ్‌నగర్‌ను అభివృద్ధి చేసి జిల్లా రూపురేఖలు మార్చిన ఘనత ఆయనదేనన్నారు. బీఆర్ఏస్ ప్రభుత్వం మరోమారు అధికారంలోకి రావాలని ఆయన గెలుపునకు పద్మశాలీలు అండగా నిలుస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా, పట్టణ మండల నాయకులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**PLOT FOR SALE**

★ ధమాకా తగ్గింపు ప్రతి ప్లాట్‌పై '1' లక్ష రూపాయలు మరియు 5 గ్రాముల బంగారం ఉచిత బహుమతి. ఇట్టి అవకాశం ఈ నవరాత్రులు మొదలు దీపావళి వరకు మాత్రమే. కొత్త కలెక్టరేట్ దగ్గర, అమిస్తాపూర్, మహబూబ్‌నగర్. త్వరపడండి.
**Cont. 7799955358, 7799955357**
NT-MBNR

**WANTED**

★Wanted experienced teacher to teach **Science** subject for classes **VI** and **VII.** English medium background is must. **Universal Central School,** Mettugadda, Mahabubnagar. **9010133022.**
NT-MBNR

**ప్రకటన**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

**DISTRIBUTORS WANTED**

★Wanted 4G బ్రాండ్ పరోటా (Parota) ప్యాకెట్స్ మార్కెటింగ్ మరియు సేల్స్ కొరకు మండలాలు మరియు జిల్లాల వారీగా డిస్ట్రిబ్యూటర్లు కావలెను. 8074422844.
NT-320905-All

**WANTED**

★ రామకృష్ణ గ్రూప్ (TS No. 1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులకు/పేషెంట్ల సేవకు, వంట/ఇంటి పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. తెలంగాణ అంతటా వర్కర్లను మీ ఇంటికి పంపగలము. Ph: 9618802390, 9912611122.
NT-314452

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794